**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 27 మార్చి, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం :** **కరోనా నివారణ చర్యలకోసం విజయవాడ, గుంటూరు సహా రాష్ట్రవ్యాపితంగా ఉన్న మా కార్యాలయాలను, విజ్ఞాన కేంద్రాలను, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవడం గురించి...**

**ఆర్యా!**

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేస్తున్న నేపథ్యంలో దాని నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. రాష్ట్ర వ్యాపితంగా వేలాది మంది ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎం.లు, డాక్టర్లు, మునిసిపల్ మరియు పోలీసు వివిధ శాఖల సిబ్బంది శక్తికొద్ది ప్రయత్నం చేస్తున్నారు. ఈ చర్యలకు మావంతు సహాయ సహకారాలు అందించదలచుకున్నాము.

అందులో భాగంగా తాడేపల్లి మండలంలో ఉన్న సుందరయ్య స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (వడ్డేశ్వరం), విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంతో పాటు రాష్ట్ర వ్యాపితంగా 13 జిల్లాల్లో ఉన్న కార్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవడానికి అనుమతించాలని మేము నిర్ణయించుకున్నాము. ప్రభుత్వం తగిన విధంగా వినియోగించుకుంటుందని ఆశిస్తున్నాం.

అదే విధంగా రాష్ట్రంలోనూ, జిల్లాల్లోనూ పార్టీ కార్యకర్తలు తగిన తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి